# చేరువ

విజయవాడ పోలీస్ సమాచార స్రవంతి మాస పత్రిక

సంచిక – 26 డిసెంబర్ – 2020 పేజీలు : 4 వెల : అమూల్యం (ప్రైవేట్ సర్క్యులేషన్)


డ్రగ్స్ వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకుని మాదక ద్రవ్యాలు సేవిస్తూ పట్టుబడి, వాటి నుండి బయట పడిన

## విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్

### నిర్వహించిన పోలీస్ కమీషనర్ గారు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. శ్రీ గౌతం సవాంగ్, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు ది. 15.12.2020వ తేదీ నుండి ది. 22.12.2020వ తేదీ వరకు విజయవాడ నగరంలో యాంటి డ్రగ్స్ అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ది.22.12.2020వ తేదీ చివరి రోజు కార్యక్రమంలో భాగంగా టాస్క్‌ఫోర్స్ ఏ.డి.సి.పి. డా॥ శ్రీ కె.వి.శ్రీనివాసరావు, ఏ.సి.పి.లు శ్రీ జి.వి. రమణమూర్తి, శ్రీ వి.ఎస్.ఎస్.వర్మ గార్ల ఆధ్వర్యంలో విజయవాడ పోలీస్ కమాండ్ & కంట్రోల్ రూమ్ నందు గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాలు సేవిస్తూ పట్టుబడిన విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., ప్రముఖ సైకాలజిస్ట్ అయిన డా. శ్రీ పి.కృష్ణదాస్ మరియు డా. శ్రీ జి. శంకరరావు గార్లు విచ్చేసి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ... మానవాళికి పెనుభూతమైనటువంటి మాదక ద్రవ్యాల వినియోగం వలన యువత తమ విలువైన భవిష్యత్తును పాడు చేసుకొంటున్నారని, ఈ మాదక ద్రవ్యాలకు ఎక్కువగా బి.టెక్ మరియు డిగ్రీ చదివే విద్యార్థులు సుమారు 18 సం.ల నుండి 25 సం. లు వయస్సులోపు వారు గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల బారిన పడుతున్నారని, దాని ప్రభావం వలన చిన్న చిన్న విషయాలకు చిరాకు పడటం, కళ్ళు ఎర్రబడటం, నిద్ర సరిగా పట్టక పోవడం, ఆకలి సరిగా వేయక పోవటం మరియు దొంగతనాలు, హత్యలు వంటి నేరాలకు పాల్పడటం జరుగుతుందని, దీని ప్రభావం తల్లిదండ్రులు తమ పిల్లలను గొప్పవాళ్ళను చేయాలనుకున్న ఆశలు ఆవిరవ్వుతున్నాయనీ, ఇది మీకు మంచి అవకాశమని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమలో మార్పు రావాలని, మీలో ఎవరైన మరలా మాదక ద్రవ్యాలు సేవిస్తూ దొరికితే వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని, దాని వలన మీకు భవిష్యత్తులో ఎటువంటి ఉద్యోగాలు రావని తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తమ పిల్లల యొక్క ప్రవర్తనను గమనిస్తూ ఉండి మాదక ద్రవ్యాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా త్రీజే గ్రూపు నాగరాజు బృందం ఆధ్వర్యంలో "మీకోసం మీరే మారాలి" అనే లఘు నాటిక రూపంలో ప్రదర్శించి మాదక ద్రవ్యాల బారిన పడితే జరిగే అనర్థాలను విద్యార్థులకు కళ్ళకు కట్టినట్లు చూపించి అవగాహన కల్పించడం జరిగింది.







ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ విజయవాడ టాస్క్‌ఫోర్స్ పోలీసులు తమకు కౌన్సిలింగ్ ఇచ్చి డీ–అడిక్షను పంపి తమ జీవితాలలో వెలుగులు నింపారని విజయవాడ పోలీసు వారికి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ శ్రీ కృష్ణమోహన్, ఎస్.ఐ.లు శ్రీ సలాం, శ్రీ నాగశ్రీనివాస్, శ్రీ రమేష్, శ్రీ వెంకటేశ్వరరావు, శ్రీ రవితేజ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆన్‌లైన్‌లో ఋణాల పేరుతో మోసాలు

### యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ఖాతాదారులను ఆకర్షించి వారి దృష్టి మరల్చడం ద్వారా ప్రస్తుతం వ్యవస్థలో జరుగుతున్న వివిధ ఆన్ లైన్ షాపింగ్ వెబ్ సైట్ ల పేరుతో మోసాలు, ఓ.టి.పి. మరియు ఓ.టి.పి. లేకుండా ఆర్థిక మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.



ప్రస్తుతం కరోనా సమయంలో ఉపాధి లేక ఎక్కువ మంది గూగుల్ ప్లే స్టోర్ నందు గల మైక్రో ఫైనాన్స్ యాప్ ల వైపు మగ్గు చూపడంతో కొందరు వారి అవసరాలను ఆసరాగా తీసుకోని మోసాలకు పాల్పడటం జరుగుతుంది. అటువంటి వారిపై విజయవాడ సైబర్ క్రైమ్ ఇన్ స్పెక్టర్ మరియు వారి సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక దృష్టి పెట్టి వారి సమాచారాన్ని సేకరించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే ప్రజలకు ఇలాంటి వాటిపై సైబర్ మిత్ర, మహిళా మిత్ర ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుంది. ఇలాంటి మోసాల బారిన పడిన వారు ధైర్యంగా సమీప పోలీస్ స్టేషన్లో లేదా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లలో పిర్యాదు చేయవచ్చు.

ఆర్.బి.ఐ. గైడ్ లైన్స్ ప్రకారం రిజిస్టర్డ్ బ్యాంక్ డిటైల్స్ మైక్రో ఫైనాన్స్ యాప్ ల నుండి పొందాలి. ఈ రోజు అనగా ది.23.12.2020వ తేదీన నూతనంగా ఆర్.బి.ఐ. గైడ్ లైన్స్ ప్రకారం ఆన్ లైన్ లో రిజిస్టర్ కాబడని యాప్ ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి https://sachet.rbi.org.in నందు ఫిర్యాదు చేయవలెను.

58వ హోంగార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవం – సందర్భంగా

## ఘనంగా హోంగార్డ్ దినోత్సవ వేడుకలు

58వ హోంగార్డు వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ సాయుధ రిజర్వుడ్ గ్రౌండ్ నందు విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివివాసులు, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు ది.06.12.2020వ తేదీన హోంగార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విజయవాడ నగర లా & ఆర్డర్–2 డి.సి.పి. శ్రీ విక్రాంత్ పాటిల్, ఐ.పి.ఎస్., గారు ముఖ్య అతిథిగా విచ్చేసినారు. ఈ సందర్భంగా డి.సి.పి. గారు తన సందేశాన్ని ఇస్తూ..... 58వ హోంగార్డు వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా ఇచ్చట సమావేశమైన హోంగార్డులకు, పోలీసు అధికారులకు, పత్రికా విలేఖరులకు మరియు విచ్చేసిన ఆహ్వానితులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేసినారు. మన విజయవాడ సిటీలో 1045 మంది హోంగార్డులు 1) శాంతి భద్రతల పరిరక్షణ 2) ట్రాఫిక్ నియంత్రణ, 3) నేర నియంత్రణ, 4) సి.ఐ.డి, 5) టాస్క్ ఫోర్స్, 6) పోలీసు అంతర్గత భద్రత, 7) పోలీసు వాహనముల డ్రైవర్లుగా, 8) కంప్యూటర్ ఆపరేటర్లగానూ, 9) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలందు భద్రత కొరకు, 10) అనేక టెక్నికల్ కేటగిరీలందు పనిచేయుచున్నారు.

హోంగార్డుల సంక్షేమం మరియు వారి పిల్లల విద్య, వైద్యం, కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం ప్రభుత్వం, గౌరవ డి.జి.పి. గారి అధ్యక్షతన హోంగార్డ్స్ ఉన్నతస్థాయి అధికారుల సమావేశంలో కొన్ని నిర్ణయాలను ప్రకటించింది.

**హోంగార్డు సంక్షేమ పథకాలు:**

1. ఈ సంవత్సరం వ్యక్తిగత ప్రమాద భీమ రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచటం జరిగింది. హోంగార్డులకు కరోనాతో చనిపోయినట్లైయితే ప్రధానమంత్రి గరీబ్ భీమా యోజన క్రింద రూ.50 లక్షల ఎక్స్ గ్రేషియా అందించడం జరుగుతుంది.
2. హోంగార్డుల యొక్క గౌరవ వేతనము నుండి నెలకి రూ. 50/–లు రికవరీ చేసి హోంగార్డు సంక్షేమ నిధికి జమచేసి, అవసరార్థము వారి సంక్షేమానికి వెచ్చించడం జరుగుతున్నది.



3. మహిళా హోంగార్డులకు వేతనంతో కూడిన 3 నెలల ప్రసూతి సెలవు.
4. హోంగార్డు కుమార్తె పెళ్ళికి రూ.5,000/–లు సహాయము చేయబడుతుంది.
5. నెలకు 2 దినాలు వేతనంతో కూడిన సెలవు మంజూరు.
6. హోంగార్డుల పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్ క్రింద రూ.2,000/– నుండి రూ. 6,000/– వరకు అందచేస్తున్నాము, ఇప్పటి వరకు 19 మంది హోంగార్డుల పిల్లలకు ఈ మెరిట్ స్కాలర్‌షిప్ ఇవ్వడం జరిగినది.
7. ఎవరైనా హోంగార్డులు దురదృష్టవశాత్తు మరణించినట్లయితే మట్టి ఖర్చులు మరియు ఇన్సిడెంటల్ ఛార్జీలుగా రూ. 20,000/–లు తక్షణ ఆర్థిక సహాయం అందించబడుతుంది.
8. సర్వీసులో ఉండి ఎవరైనా హోంగార్డు సహజ మరణం పొందినచో వారికి రూ.15,000/–మరియు ఏదైన దుర్ఘటనలో చనిపోయినవారికి హోంగార్డు వెల్ఫేర్ ఫండ్ నుండి 20,000/– మరియు రూ.5 లక్షలు ప్రభుత్వం నుండి ఎక్స్ గ్రేషియాగా అందజేయబడుతోంది. ఈ సంవత్సరం చనిపోయిన ముగ్గురు(3) హోంగార్డుల యొక్క నామినీలకు రూ.5 లక్షల చొప్పున చెల్లించటం జరిగింది.
9. హోంగార్డులకు పోలీస్ డిపార్ట్ మెంట్ లో చేరుటకు సివిల్ విభాగాలలో 8 శాతం మరియు సాయుధ రిజర్వు పోలీస్, ఫైర్ సర్వీసులలో 5 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మరియు 32 సంవత్సరముల గరిష్ట వయోపరిమితి వరకు పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో అర్హతగా ఇవ్వబడినది.
10. హోంగార్డులకు ఎ.పి హౌసింగ్ స్కీమ్ నందు అర్హులైన హోంగార్డులకు ఇండ్ల మంజూరు చేయు నిమిత్తం కలెక్టర్ గారికి లేఖ వ్రాయగా విజయవాడ మున్సిపాలిటీ పరిధిలో 302 మంది, గ్రామీణప్రాంతంలో 100 మంది హోంగార్డులను వై.ఎస్.ఆర్. గృహ వసతి స్కీంలో చేర్చినారు.
11. వై.ఎస్.ఆర్ వైద్యసేవ క్రింద ఇప్పటివరకు 964 మంది హోంగార్డులకు హెల్త్ కార్డులను అందించడం జరిగింది.
12. హోంగార్డుల సేవలు గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఉత్కృష్ట మరియు అతి ఉత్కృష్ట పథకాలు 40 మందికి సీనియారిటీ ప్రాతిపదికన ఇవ్వడం జరిగినది. ఈ సంవత్సరానికి గాను 30 మంది హోంగార్డులను నామినేట్ చేయడం జరిగినది. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వ అత్యున్నత మెడల్స్ అయిన ప్రెసిడెంట్ మెడల్స్ కి మన యూనిట్ నుండి 5 మంది హోంగార్డులను రిపబ్లిక్ డే–2021కి గాను నామినేట్ చేసి ప్రపోజల్స్ పంపటం జరిగినది.
13. కరోనా వైరస్ ఎఫెక్ట్ అయిన హోంగార్డులకు రూ.5,000/–లు చొప్పున 55 మందికి ఇవ్వడం జరిగింది. అంతేకాక కరోనా వచ్చిన వారికి ఐ.సి.ఐ.సి.ఐ. లంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా రూ.25,000/– క్లైమ్ చేసి ఇవ్వటం జరుగుతుంది. ఇప్పటివరకు 16 మందికి ఇన్సూరెన్స్ క్లైమ్ ఇవ్వడం జరిగింది.
14. అదేవిధంగా విజయవాడ సిటీ హోంగార్డ్స్ అందరిని ప్రధాన మంత్రి భీమా సురక్ష యోజన స్కీంలోచేర్పించటం జరిగింది.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి మేరీ ప్రశాంతి, సి.ఎస్. డబ్ల్యూ డి.సి.పి ఎ.బి.టి.ఎస్. కుమారి ఉదయ రాణి, టాస్క్ ఫోర్స్ ఏ.డి.సి.పి. శ్రీ కె.వి. శ్రీనివాసరావు, హోంగార్డ్స్ కమాండెంట్ శ్రీ బి.రామకృష్ణ, ఎ.ఆర్.హెడ్ క్వార్టర్స్ ఏ.సి.పి. శ్రీ చెంచిరెడ్డి, హోంగార్డ్స్ ఏ.సి.పి. శ్రీ ఐ.మోహన్ కుమార్, హోంగార్డ్స్ ఆర్.ఐ. రామినేని శిరీష, ఆర్.ఎస్.ఐ.లు మరియు హోంగార్డ్స్ కుటుంబ సభ్యులు మరియు హోంగార్డ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### డిసెంబర్ 2019 మరియు డిసెంబర్ 2020 నెలలో నమోదైన

## నేరాల విశ్లేషణ

- దొంగతనాలు, ఆటో మొబైల్ దొంగతనాలు, పశువుల దొంగతనాలు, గృహ హింస, ఆత్మహత్యకు ప్రేరేపించుట, రెండో వివాహము, హత్యా ప్రయత్ననేరం, రోడ్డుప్రమాదాలలో మరణాలు, తీవ్రగాయాలు, మానభంగము, కిడ్నాపింగ్, మోసాలు, దొంగనోట్ల ముద్రణ, రోడ్డు ప్రమాదాలలో సాధారణ గాయాలు, 354 ఐపిసి 53.44% తగ్గించడం జరిగింది.
- హత్య, పగటి ఇంటి దొంగతనాలు, వైర్ల దొంగతనాలు, సాధారణ గాయాలు, నమ్మక ద్రోహం, ఇతర దొంగతనాలు, ఇతర ఐపిసి 95.16% పెరుగుదల నమోదైనది.
- రాత్రిపూట ఇంటి దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలలో తీవ్రగాయాలు 100% నివారించుట జరిగినది.
- సొత్తు కోసం హత్య, కల్పబుల్ హోమీసైడ్, దోపిడి, సైకిల్ దొంగతనాలు, జేబు దొంగతనాలు, వరకట్న వేధింపులు మరియు ఆత్మ హత్యకు ప్రేరేపించుట, వరకట్న చావులు, అల్లర్లు నియంత్రణలో వున్నవి.

## నేరాల నివారణ, తగ్గుదలలో విజయవాడ సిటీ పోలీసుల చర్యలు

- పగలు మరియు రాత్రి సమయాలలో పటిష్టమైన గస్తీ
- నేర నివారణకు ప్రత్యేకముగా క్రైమ్ బృందాలతో రాత్రి సమయాలలో గస్తీ
- సమర్థవంతంగా వాహనముల తనిఖీలు
- అనుమానితులు, నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై పోలీసు స్టేషన్ స్థాయిలో నిఘా
- అత్యవసర పోలీసు సేవలైన డయల్ 100, ఈ-రక్షా సేవలు ఆరు నిముషాల లోపు పోలీసులు అందుబాటులో వుంటారు.
- సీసీటీవీల ద్వారా అన్ని ముఖ్యమైన ప్రాంతాలపై నిఘా
- "లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం" (LHMS) సమర్ధవంతంగా అమలు
- "చేరువ" కార్యక్రమము ద్వారా ప్రజలలో నేర నియంత్రణపై అవగాహన
- పోలీసు ఇంటర్సెప్టర్ వాహనాల ద్వారా 24 గంటలు ప్రజలకు అందుబాటులో విజిబుల్ పోలీసింగ్

### స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో

# కోడి పందాల శిబిరంపై దాడి

### ఐదుగురు నిందితుల అరెస్ట్, నిందితుల వద్ద నుండి రూ. 26,270/- నగదు, 5-సెల్ ఫోన్స్, రెండు కోళ్ళు, 16-కోడి కత్తులు మరియు 2-మోటారు బైక్స్ స్వాధీనం

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., మరియు ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ఎన్ ఫోర్స్‌మెంట్ బ్యూరో కమీషనర్ శ్రీ వినిత్ బ్రిజ్‌లాల్ గార్ల ఆదేశాల మేరకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఏ.డి.సి.పి. శ్రీ ఎం.సత్తిబాబు గారికి రాబడిన సమాచారం మేరకు వారి సిబ్బందితో ది.25.12.2020వ తేదీన విజయవాడ, అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి, దేవీ నగర్ లో చట్ట వ్యతిరేకంగా కోడి పందాలను నిర్వహిస్తున్న ఐదుగురు నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు వారి వద్ద నుండి రూ.26,270/-లు నగదు, 5-ఫోన్లు, 2-కోళ్ళు, 16-కోడి కత్తులు మరియు 2-మోటారు బైక్ లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ తనిఖీలలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ శ్రీ హనీష్, ఎస్.ఐ శ్రీ భరత్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటిలో దొంగతనానికి పాల్పడిన నిందితుని అరెస్ట్

### రూ.4 లక్షల 20 వేలు విలువగల 140గ్రాముల బంగారం స్వాధీనం

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు క్రైమ్ ఏ.డి.సి.పి. శ్రీ యం.సుభాస్ చంద్రబోస్ గారి పర్యవేక్షణలో సి.సి.ఎస్., ఏసిపిలు శ్రీ కె.శ్రీనివాసరావు, శ్రీ సి. హెచ్.శ్రీనివాసరావు గార్ల ఆధ్వర్యంలో ది.21.12.2020వ తేదీన విజయవాడ సి.సి.ఎస్., పోలీసులకు రాబడిన సమాచారం మేరకు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయకుని గుడి సమీపంలో అనుమానంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితుడు భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇంటిలోని తాళాలను దొంగిలించి అదే తాళంతో నేరానికి పాల్పడినట్లు వెల్లడి కావడంతో అతన్ని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి సుమారు రూ. 4 లక్షల 20 వేలు విలువ గల 140 గ్రాముల బంగారు వస్తువులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుని వివరాలు... విజయవాడ, శాంతినగర్, కేదారేశ్వరపేటకు చెందిన రేనమల్ల రాంబాబు అలియాస్ రాము(22). విచారణలో... నిందితుడు భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యాధరపురం, కబేళా సెంటర్, బ్రహ్మయ్య కాలనీకి చెందిన చెక్కా సుబ్బారావు అనే వాని ఇంటి నిర్మాణం నిమిత్తం తాపీ పని చేస్తూ వారితో కలివిడిగా వుంటూ, వారి ఇంటిలో తిరుగుతూ, వారికి అనుమానం రాకుండా విలువైన వస్తువులు ఎక్కడ పెట్టేది అంతా గమనించి, వాటిని ఎలాగైనా దొంగిలించి వాటి ద్వారా జల్సాగా జీవించాలని అనుకున్నాడు. ఈక్రమంలో తాను చెక్కా సుబ్బారావు గారి ఇంటిలో గోడకు తగిలించి ఉన్న ఇంటి తాళంచెవిని దొంగిలించి వాటి సహాయంతో వారు ఇంటిలో లేని సమయంలో ది.18.12.2020వ తేదీన మధ్యాహ్నం సమయంలో ఎవరికీ అనుమానం రాకుండా దొంగిలించిన తాళాలతో ఇంటి తాళాలు తెరచి ఇంటిలోకి ప్రవేశించి 140 గ్రాముల బంగారు వస్తువులు దొంగిలించడం జరిగింది. కేసును దర్యాప్తులో చురుగ్గా వ్యవహరించి నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేయడంలో విధి నిర్వహణలో ప్రతిభ చూపిన సి.సి.ఎస్., ఇన్ స్పెక్టర్ మరియు సిబ్బందిని పోలీస్ కమీషనర్ గారు అభినందించడం జరిగింది.

### టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో

# యువకుడిపై దాడి

### ఏడుగురు నిందితులు అరెస్టు




ది.21.12.2020వ తేదీన ఉదయం సుమారు 08.30 గంటల సమయంలో టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధి, పాలఫ్యాక్టరీ వెనుక రైల్వే అప్ యార్డు వద్ద కొంత మంది వ్యక్తులు మాస్కులు ధరించి పసుపులేటి మహేశ్వరసాయి(22) ను అడ్డగించి అతన్ని బెదిరించి తన బైక్ తాళాలు లాక్కుని తనను చుట్టుముట్టి తన ముఖం పైన చేతులతో కొట్టి క్రింద పడవేసి కాళ్ళతో తన్ను తుండగా, ఇంతలో అతను కేకలు వేయగా అతని కేకలకు చుట్టు ప్రక్కల వారు రావడంతో వారు అక్కడ నుండి పారిపోయినట్లు, పసుపులేటి మహేశ్వరసాయి అను అతను ది. 22. 12. 2020వ తేదీన టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైమ్. నెం. 667/2020 సెక్షన్ 341, 323 R/W 34 ఐపిసి క్రింద కేసు నమోదు చేయడం జరిగింది. ఈ క్రమంలో జరిగిన సంఘటనపై విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి. శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు లా అండ్ ఆర్డర్-2 డి.సి.పి. శ్రీ విక్రాంత్ పాటిల్, ఐ.పి.ఎస్., గారి పర్యవేక్షణలో వెస్ట్ జోన్ ఏ.సి.పి. శ్రీ హనుమంతరావు, టూటౌన్ ఇన్ స్పెక్టర్ శ్రీ ఎమ్.డి. ఉమర్ మరియు వారి సిబ్బందిని అప్రమత్తం చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా సంఘటన జరిగిన ప్రదేశం మరియు నిందితులు ప్రయాణించిన మార్గం పరిగణలోకి తీసుకుని ఆ ప్రాంతంలో గల సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలించడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా తెలిసిన వ్యక్తులా లేదా ఇంకెవరైనా దుండగులు చేసి ఉంటారా అనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేసి సీసీ కెమెరా దృశ్యంలో నిందితులను గుర్తించి గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది. ఈ క్రమంలో ది. 23, 12.2020వ తేదీన పైపుల రోడ్డు సెంటర్ వద్ద నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడం జరిగింది. అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు: 1) విజయవాడ, తోటావారి వీధి, అజిత్ సింగ్ నగర్‌కు చెందిన గున్నాబత్తుల జ్ఞానదీప్, (2) విజయవాడ, పాయకాపురం, న్యూ రాజీవ్ నగర్ కు చెందిన రాచకుంట గుణశేఖర్, 3) విజయవాడ, పాయకాపురం, న్యూ రాజీవ్ నగర్‌కు చెందిన పిట్టా రూపేష్, 4) విజయవాడ, పాయకాపురం, న్యూ రాజీవ్ నగర్‌కు చెందిన మాదాల రవీంద్ర, 5)విజయవాడ, ప్రకాష్ నగర్, గాయత్రీ నగర్‌కు చెందిన పస్వా బాలాజీ అలియాస్ బల్ జిత్, 6)విజయవాడ, వై.ఎస్.ఆర్. కాలనీ, జక్కంపూడి, కొట్టె నవీన్ కుమార్ అలియాస్ నాని, 7)విజయవాడ, న్యూ రాజీవ్ నగర్,రాధా నగర్, డాక్టర్ కాలనీకు చెందిన పత్తివాడ సాయి దుర్గారావు.

## విజయవాడ పోలీసుల సమగ్ర దర్యాప్తు - వేగవంతంగా శిక్షలు

- ✔ భవానీపురం పి.ఎస్ నందు 2015 సం.లో మోటారు సైకిల్ గ్రుద్దిన కేసులో నిందితుడు లారీ డ్రైవరు వెమురి గురవయ్య (40) కు 3 వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు వారు 6 నెలలు జైలు శిక్ష మరియు 3,000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.
- ✔ పెనమలూరు పి.ఎస్ నందు 2015 సం.లోదౌర్జన్యంగా ఇంటిలోకి ప్రవేశించి కొట్టి గాయపరిచిన కేసు లో నిందితుడు పోలేపల్లి చందు (22) కు 7 వ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు వారు 5 రోజులు జైలు శిక్ష మరియు 10,000 /-జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.
- ✔ అజిత్ సింగ్ నగర్ పి. ఎస్ నందు 2020 సం.లో మాదక ద్రవ్యాలు అమ్ముతున్న నిందితుడు ఆదిమూల వెంకట ప్రసాద్‌కు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు వారు 3,000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.
- ✔ అజిత్ సింగ్ నగర్ పి. ఎస్ నందు 2020 సం.లో మాదక ద్రవ్యాలు అమ్ముతున్న నిందితుడు అడ్డడ చిట్టిబాబు కు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు వారు 3,000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.
- ✔ అజిత్ సింగ్ నగర్ పి. ఎస్ నందు 2020 సం.లో మాదక ద్రవ్యాలు అమ్ముతున్ననిందితుడు గూడపాటి రంగారావుకు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు వారు 3.000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.
- ✔ భవానీపురం పి. ఎస్ నందు 2020 సం లో. ఎలక్షన్ నిబంధనలు ఉల్లంఘించిన నిందితుడు షేక్ గౌసికి చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు వారు 1,500/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.
- ✔ మాచవరం పి. ఎస్ నందు 2019 సం లో. నిర్లక్ష్యంతో తీవ్ర గాయం కలిగించిన నిందితులు మోటార్ సైకిల్ డ్రైవరు తమ్మిశెట్టి రాఘవేంద్ర రావు,మోటార్ సైకిల్ ఓనర్ తమ్మిశెట్టి బాబు రావు కు 8 వ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు వారు డ్రైవరుకి 1,500/-, ఓనర్‌కి 1,000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.
- ✔ మాచవరం పి. ఎస్ నందు 2020 సం.లో ర్యాష్ డ్రైవింగ్ చేసిన నిందితుడు నూతనపాటి శ్రీనివాస రావు కు 2 వ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు వారు 1,000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.
- ✔ సూర్యరావు పేట పి. ఎస్ నందు 2020 సం.లో ర్యాష్ డ్రైవింగ్ చేసిన నిందితుడు కర్ర వంశీ (24) కు 2 వ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు వారు 1,000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.
- ✔ గవర్నర్ పేట పి. ఎస్ నందు 2020 సం లో. నిర్లక్ష్యంతో గాయపరిచిన నిందితుడు మోహమాద్ హాజమతుల్లా కు 2 వ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు వారు 1,000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.
- ✔ సూర్యరావు పేట పి. ఎస్ నందు 2020 సం.లో మోటార్ వాహన చట్టం నిబంధనలు ఉల్లంఘించిన నిందితుడు హమర సింగ్ ,మోటార్ సైకిల్ ఓనర్ వీరమ్మ శెట్టి నరేష్ కు 2 వ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు వారు డ్రైవరుకి 500/- , ఓనర్ కి 1,000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.
- ✔ సత్యనారాయణ పురం పి.ఎస్ నందు 2019 సం.లో నిర్లక్ష్యం తో ఒకరి ప్రాణాలు తీసిన కేసు లో నిందితుడు వడియార్ గణేష్ కార్లపూడి తారా ప్రకాష్ (40) కు 3 వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు వారు 500/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.
- ✔ మాచవరం పి. ఎస్ నందు 2019 సం లో. నిర్లక్ష్యంతో గాయపరిచిన నిందితుడు లారీ డ్రైవరు షేక్‌బాజీ కు 2 వ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు వారు 500/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.
- ✔ మాచవరం పి.ఎస్ నందు 2020 సం.లో నిర్లక్ష్యంతో గాయపరిచిన నిందితుడు బూకయ్య నాంచారయ్య నాయక్ కు 2 వ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు వారు 500/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.
- ✔ మాచవరం పి.ఎస్ నందు 2020 సం లో. నిర్లక్ష్యంతో గాయపరిచిన నిందితుడు కోటేష్ కుమార్‌కు 2 వ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు వారు 500/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.
- ✔ మాచవరం పి. ఎస్ నందు 2020 సం లో. నిర్లక్ష్యంతో గాయపరిచిన నిందితుడు మందల ఇమ్మానియల్ కు 2 వ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు వారు 500/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.
- ✔ మాచవరం పి. ఎస్ నందు 2020 సం లో. నిర్లక్ష్యంతో గాయపరిచిన నిందితుడు పోవెల నాగ మహేష్ కు 2 వ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు వారు 500/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

### అక్రమ మార్గంలో మద్యం & ఇసుక తరలిస్తున్న నిందితులపై స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో

# స్పెషల్ డ్రైవ్

| మద్యం కేసుల వివరాలు | | ఇసుక కేసుల వివరాలు | |
|---|---|---|---|
| మొత్తం కేసులు | 20 | మొత్తం కేసులు | 10 |
| అరెస్టు అయిన ముద్దాయిలు | 36 | అరెస్టు అయిన ముద్దాయిలు | 20 |
| సీజ్ చేసిన వాహనాలు | 6 | వాహనాలు | 17 |
| సీజ్ చేసిన మద్యం (సీసాలు) | 1018 | స్వాధీనం చేసుకున్న ఇసుక(ట.) | 248 |

# విజయవాడ పోలీస్ కమీషనరేట్ 2020 సం.సమీక్ష



1. 2020వ సంవత్సరంలో నమోదు అయిన కేసుల సంఖ్య-5,586 ఇది 2018వ సం.తో పోలిస్తే 958 కేసులు తగ్గాయి, తగ్గుదల 14.63%. అదే విధంగా 2019వ సం.తో పోలిస్తే 766 కేసులు తగ్గాయి, తగ్గుదల 12.05%
2. 2020వ సం.లో చోరీ కేసులలో 69.7% నేరస్థులను పట్టుకోవడం జరిగింది. చోరీ చేయబడిన ఆస్థివిలువ రూ.12,16,93,226/- లు, స్వాధీనపర్చుకున్న ఆస్థి విలువ రూ.9,58,62,724/-, స్వాధీన పర్చుకున్న ఆస్థి విలువ 78.77%.
3. సైబర్ క్రైమ్ కేసులలో 2020 సం.లో పోగొట్టుకున్న ఆస్థి విలువ రూ.3,48,04,295/-, స్వాధీన పర్చుకున్న ఆస్థి విలువ రూ. 1,26,85,901/-, స్వాధీన పర్చుకున్న ఆస్థి విలువ 36.45%.
4. 2020వ సం.లో జూలై నెల చివరకు 8,108 పరిశోధన పూర్తి కావలసిన కేసులు ఉండగా 2020 డిసెంబరు నెల చిరకు ఆ కేసుల సంఖ్య 5,670 తగ్గిన కేసుల సంఖ్య 2,438 తగ్గుదల30.06%.
5. మహిళలపై జరిగిన నేరాల విషయంలో, 2020వ సం.లో 2018వ సం.తో పోలిస్తే 17.04% తగ్గగా, అది 2019వ సం.తో పోలిస్తే 11.97% తక్కువగా ఉంది.
6. ఎస్.సి. మరియు ఎస్.టి. కేసుల విషయంలో చూస్తే, 2018వ సం.లో 55 కేసులు నమోదు కాగా, 2020వ సం.లో 45 కేసులు నమోదు కావడం జరిగింది.
7. **కోర్టు మానిటరింగ్ సిస్టం:**
   - విజయవాడ సిటీ పోలీసు నందు కోర్టు మానిటరింగ్ సిస్టంను 2004వ సం.లో ప్రారంభించడం జరిగింది. ఈ తరహా వ్యవస్థను ప్రారంభించడం భారతదేశంలో ఇదే మొట్టమొదటిది.
   - ఈ వ్యవస్థను ప్రారంభంచిన తరువాత కోర్టు వ్యవహారాలలో కేసుల విచారణ విషయంలో పోలీసు వారి పని సామర్థ్యంలో గణనీయమైన పురోగతి పొందటం వలన, నేర నిరూపణ శాతం బాగా పెరిగింది.
   - ఈ వ్యవస్థను ప్రారంభించిన తరువాత కోర్టు వ్యవహారాలకు వినియోగించే పోలీసు సిబ్బంది తగ్గింది.
8. **విచారణలో ఉన్న కేసులు:**
   ఎ) 2018వ సం.లో 8,22 కేసులు
   బి) 2019వ సం.లో 7,935 కేసులు
   సి) 2020వ సం.లో 8,886 కేసులు
9. **నేర నిరూపణ శాతం:**
   ఎ) 2018వ సం.లో నేరనిరూపణ శాతం-53.
   బి) 2019వ సం.లో నేరనిరూపణ శాతం-50.
   సి) 2020వ సం.లో నేరనిరూపణ శాతం-55.
10. **పెట్టి కేసుల వివరాలు:**
   ఎ) 2018వ సం.లో 17,222 పెట్టి కేసులను పట్టుకుని రూ.33,03,282/- లను సీజ్ చేయటం జరిగింది.
   బి) 2019వ సం.లో 16,718 పెట్టి కేసులను పట్టుకుని రూ.30,12,610/-లను సీజ్ చేయటం జరిగింది.
   సి) 2020వ సం.లో 15,382 పెట్టి కేసులను పట్టుకుని రూ.24,75,291/- లను సీజ్ చేయటం జరిగింది.
11. **రోడ్డు ప్రమాద కేసులు:**
   ఎ) 2018వ సం.లో జరిగిన ప్రమాదాలు-1,494.
   బి) 2019వ సం.లో జరిగిన ప్రమాదాలు-1,371.
   సి) 2020వ సం.లో జరిగిన ప్రమాదాలు-967.
   రోడ్డు ప్రమాదాలలో మృతులు:
   ఎ) 2018వ సం.లో-365.
   బి) 2019వ సం.లో-357.
   సి) 2020వ సం.లో-264.
   రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారు:
   ఎ) 2018వ సం.లో గాయపడిన వారు-1.472
   బి) 2019వ సం.లో గాయపడిన వారు-1,384.
   సి) 2020వ సం.లో గాయపడిన వారు-948.
12. **ఎమ్.వి. యాక్ట్ కేసులు:**
   2020వ సం.లో 6,94,891 కేసులు నమోదు చేసి రూ.9,86,08,400/-లు జరిమానా వసూలు చేయడం జరిగింది.
13. **గంజాయి కేసులు:**
   2020వ సం.లో 75 కేసులు పట్టుకుని 4,135.57 కేజీల గంజాయిని, 44 వాహనాలను, 54 సెల్‌ఫోన్‌లను సీజ్ చేసి, 166 మందిని అరెస్టు చేయడం జరిగింది. సీజ్ చేసిన గంజాయి విలువ రూ. 1,60,95,200/- ముద్దాయిలపై ఎన్.డి.పి.ఎస్. కేసులు నమోదు చేయడం జరిగింది.
14. **గుట్కా కేసులు:**
   2020వ సం.లో 160 కేసులు నమోదు చేసి, 226 మందిని అరెస్టు చేసి, రూ. 6,30,000/-ల నగదును, 19 వాహనాలను, 20 సెల్‌ఫోన్‌లను సీజ్ చేయడం జరిగింది. సీజ్ చేసిన గుట్కా, ఖైని, జర్దాల విలువ రూ.2,08,89,658/-
15. **లిక్కరు కేసులు:**
   2020వ సం.లో 1,231 కేసులు పట్టుకుని, 2,435 మందిని అరెస్టు చేయడం జరిగింది. వారి నుంచి 1,02,957 లిక్కర్ బాటిల్స్ సీజ్ చేయడం జరిగింది. సీజ్ చేసిన వాటి విలువ రూ. 4,35,65, 100/-
16. **విజిబుల్ పోలీసింగ్:**
   - విజిబుల్ పోలీసింగ్ లో శాంతి భద్రతలు మరియు ట్రాఫిక్ విభాగాలకు సంబంధించిన పోలీసు వారు పాల్గొనుట జరుగుచున్నది.
   - ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వాహన తనిఖీలు చేయుట జరుగుచున్నది.
   - ఫుట్ పెట్రోలింగ్ ను తరచుగా చేస్తూ, రోడ్లపై ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా చూడటం జరుగుచున్నది.
   - చేరువ వాహనాలను ఉపయోగించి ముఖ్యమైన జంక్షన్స్ వద్ద రద్దీ సమయాలలో సైబర్ నేరాలకు సంబంధించి, దొంగతనాలను సంబంధించి, ఇంకా ట్రాఫిక్ కు సంబంధించి వీడియోలను ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కలిగించడం జరుగుచున్నది.
   - ఇంటర్సెప్టర్ వాహనాలను ముఖ్యమైన జంక్షన్స్ వద్ద పోలీసు సిబ్బందితో ఏర్పాటుచేయటం జరిగింది.
17. **రౌడీ షీట్స్: -**
   - 2020వ సం.లో నగర బహిష్కరణ చేయబడిన రౌడీ షీటర్లు-10
   - 2020వ సం.లో కొత్తగా రౌడీ షీట్లు తెరువ బడిన వారు-79
   - 2020వ సం.లో కొత్తగా డి.సి. షీట్లు తెరువ బడిన వారు-06
   - 2020వ సం.లో కొత్తగా కె.డి. షీట్లు తెరవ బడిన వారు-26
   - 2020వ సం.లో కొత్తగా సస్పెక్ట్ షీట్లు తెరవ బడిన వారు-233
18. **సెక్యూరిటీ కేసులు:**
   2020వ సం.లో సెక్షన్ 107, 109 మరియు 110 ఆఫ్ సి.ఆర్.పి.సి.లకు సంబంధించి మొత్తం 853 కేసులు నమోదు చేసి 2,401 మందిన అరెస్టు చేయడం జరిగింది.
19. **కనిపెట్టబడిన ముఖ్యమైన కేసులు:**
   1) క్రైమ్ నెం.23/2020 సెక్షన్ 457, 380 ఐ.పి.సి., ఉయ్యూరు టౌన్ పోలీస్ స్టేషన్ లో రాత్రి పూట చోరీ కేసు ఇందులో ముద్దాయిలను అరెస్ట్ చేసి, రూ.37,44,990/-లను రికవరీ చేయటం జరిగింది.
   2) క్రైమ్ నెం. 38/2020 సెక్షన్ 395 ఐ.పి.సి, ఉయ్యూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో దోపిడీ కేసు నమోదు కాగా ఇందులో 5 మంది ముద్దాయిలను అరెస్టు చేసి రూ.80,000/-లను రికవరీ చేయటం జరిగింది.
   3) క్రైమ్ నెం. 632/2020 సెక్షన్ 395 ఐ.పి.సి., మాచవరం పోలీస్ స్టేషన్ దోపిడీ కేసు నమోదు కాగా ఈ కేసును నేరం జరిగిన 24 గంటలలో 8 మంది నిందితులను అరెస్టు చేసి రూ. 48 లక్షల 50వేలు రికవరీ చేయటం జరిగింది.
   4) క్రైమ్ నెం. 427/2020 సెక్షన్ 420, 379 ఐ.పి.సి. సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్‌లో నమోదు అయిన ఈ కేసులో 15 రోజుల లోపుగా వివిధ రకాల సాంకేతిక పద్ధతులైన వాట్సాప్, ఫేస్ బుక్, లింక్డ్ ఇన్ వంటి వాటిని ఉపయోగించి 6 మంది ముద్దాయిలను అరెస్టు చేసి, రూ. 49,500/-లను రికవరి చేసి, రూ. 2,95,786/-లను బ్యాంక్ అధికారుల ద్వారా స్తంబింప చేయడం జరిగింది.
   5) క్రైమ్ నెం. 453/2020 సెక్షన్ 143, 148, 188, 269, 324, 302, 307 రెడ్ విత్ 146 మరియు 120(బి), 109 ఐ.పి.సి, 51 ఆఫ్ ఎన్.డి.ఎమ్.ఎ. యాక్ట్, పటమట పోలీస్ స్టేషన్‌లో నమోదు అయిన గ్యాంగ్ వార్ కేసులో నేరం జరిగిన 7 రోజులలోపే కె.టి.ఎమ్.పండు గ్యాంగ్ కు చెందిన మొత్తం 31 మంది ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగింది. ఈ కేసులో ఛార్జిషీట్ ది. 28.08.2020వ తేదీన వేయడం జరిగింది. 8 మందిపై రౌడీ షీట్లు, 20 మందిపై సస్పెక్ట్ షీట్లు తెరవడం జరిగింది.
   6) క్రైమ్ నెం. 616/2020 సెక్షన్ 381 IPC వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో జ్యూయలరీ షాపులో దొంగతనం కేసు నమోదు చేయగా, ఈ నేరం జరిగిన 3 గంటలలోపే సి.సి.టి.వి వీడియోను పరిశీలించడం ద్వారా ముద్దాయిని అరెస్టు చేసి రూ. 4,10,40,000/-ల విలువగల దొంగలించబడిన ఆస్థిని రికవరీ చేయడం జరిగింది. ఈ షాపులో పని చేస్తున్న గుమస్తానే ఈ నేరం చేసి, గుర్తు తెలియని వ్యక్తులు దోపిడీ చేసినట్లుగా తప్పుడు కథ అల్లటం జరిగింది.
20. **ముఖ్యమైన నేర నిరూపణ కేసులు:**
   ఎ) క్రైమ్ నెం. 733/2019 సెక్షన్ 302, 354(బి), 201, 376 రెడ్ విత్ 511 ఐ.పి.సి. సెక్షన్ 8 ఆఫ్ ఫోక్సో యాక్ట్ 2012, భవానీపురం పోలీస్ స్టేషన్ కేసులో(ఉరి శిక్ష కేసు)
   - టి.వి. చూడటానికి పొరుగింటికి వెళ్ళిన 8 ఏళ్ళ బాలికపై ఆ ఇంటి ఓనరు అత్యాచారం చేసి చంపి, దాచి పెట్టాడు.
   - ఈ కేసులో నేరం జరిగిన 48 రోజులలో ఛార్జిషీట్ కోర్టులో ఫైల్ చేయడం జరిగింది. 8 నెలలలోపే విచారణ పూర్తి అయింది.
   - ఈ కేసులో పోలీసు వారు అవిశ్రాంతి ప్రయత్నాలు వలన, ముద్దాయి అయిన బర్లపూడి పెంటయ్యను కోర్టు వారు ఉరి శిక్ష విధించారు. దీని ద్వారా ఇటువంటి నేరస్థులకు తీవ్ర హెచ్చరికలను పంపటం జరిగింది.

   బి) క్రైమ్ నెం. 366/2016 సెక్షన్ 498(ఎ), 307 ఐ.పి.సి. సత్యానారాయణపురం (భార్యపై హత్యాయత్నం)
   - ఈ కేసు పెజ్జోని పేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగింది. ఈ కేసులో ముద్దాయి అయిన కూరెళ్ళ మహేష్ బాబును అరెస్టు చేసి, రిమాండుకు పంపడం జరిగింది.
   - కోర్టులో కేసు విచారణ అనంతరం కోర్టు వారు ముద్దాయికి 10 సం.లు కారాగార శిక్ష, రూ.250/లు జరిమానా విధిచడం జరిగింది.

   సి) క్రైమ్ నెం. 646/2016 సెక్షన్ 376(1) మరియు 450 ఐ.పి.సి. అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ లో (వృద్ధ మహిళపై అత్యాచార కేసు)
   - ఈ కేసులో ముద్దాయి అయిన పిన్నబోయిన కోటేశ్వరరావు అజిత్ సింగ్ నగర్‌లో నివాసం ఉంటున్న 77 సం.ల వృద్ధురాలిపై అత్యాచారం చేయటం జరిగింది. ముద్దాయిని అరెస్టు చేసి, ఛార్జిషీట్ వేయటం జరిగింది.
   - కేసు విచారణ అనంతరం కోర్టు వారు ముద్దాయికి 3 నెలల సాధారణ జైలు శిక్ష విధించారు.

   డి) క్రైమ్ నెం.43/2015 సెక్షన్ 302 ఐ.పి.సి. టూటౌన్ పోలీస్ స్టేషన్.
   - ఈ కేసులో ముద్దాయి అయిన మాలపోగు నాగరాజు జక్కంపూడిలోని వై.ఎస్.ఆర్. కాలనీలో ఉండే మహిళ ఇంటికి వెళ్ళి, గొడవ పెట్టుకుని, కత్తితో పొడిచి చంపాడు. ముద్దాయిని అరెస్టు చేసి, ఛార్జిషీట్ వేయడం జరిగింది.
   - కేసు విచారణ అనంతరం కోర్టు వారు ముద్దాయికి జీవిత ఖైదు జైలు శిక్ష మరియు రూ. 500/- జరిమానా విధించడం జరిగింది.
21. **కమ్యూనిటీ పోలీసింగ్:**
   ఎ) మహిళామిత్ర:
   - ఈ మహిళామిత్రలో మొత్తం 161 మంది ఆడవారు సభ్యులుగా ఉన్నారు. అందులో 36 మంది పోలీసువారు. మిగతా 125 మంది పబ్లిక్.
   - విజయవాడలోని అన్ని పోలీసు స్టేషన్ పరిధిలో మొత్తం-58 మహిళా మిత్ర మీటింగ్లు జరిగినవి(14.09.2020 నుడి 23.12.2020 వరకు)
   - సభ్యులకు ఫోక్సో చట్టం, నిర్భయ చట్టం, బాల్యవివాహ చట్టం, బాల కార్మికుల చట్టం, మహిళాలపై వేధింపులు, ఈవ్ టీజింగ్, వరకట్న వేధింపులు మొదలగు వాటి గురించి వివరించడం జరిగింది.

   బి) సైబర్ మిత్ర:
   - ఇంటర్‌నెట్ ఆధారిత కార్యక్రమాలలో మహిళలకు భద్రత కల్పించడం దీని విధి.
   - 36 కాలేజీలలో 1,580 మంది సైబర్ వారియర్స్ ఉన్నారు. 49 గ్రూపులను ఏర్పాటు చేయడం జరిగింది.
   - విద్యార్థులకు సైబర్ క్రైమ్ విషయంలో అవగాహన కల్పించడం కోసం వివిధ కాలేజీలలో మీటింగ్ లు ఏర్పాటు చేయడం జరిగింది

   సి) ఆపరేషన్ ముస్కాన్:
   2020వ సం.లో మూడు దఫాలుగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇందులో మొత్తం-424 మంది బాలలను రెస్క్యూ చేయడం జరిగింది. అందులో 401 మంది బాలురు, 23 మంది బాలికలు ఉన్నారు. అందరిని సి.డబ్ల్యూ.సి. ద్వారా వారి తల్లితండ్రులకు అప్పగించడం జరిగింది.
22. **మాదక ద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమం:**
   - 2020వ సం.లో ది.15.12.2020 నుండి ది. 22.12.2020 వరకు విజయవాడలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మాదక ద్రవ్యాలకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా పోలీస్ కమీషనర్ గారి ఆధ్వర్యంలో సిటీ టాస్క్ ఫోర్స్ వారు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.
   - ది. 18.12.2020వ తేదీన విజయవాడలోని కె.బి.ఎన్.కళాశాలలో, వివిధ కళశాలకు, పాఠశాలకు సంబంధించిన విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.
   - ది. 21.12.2020వ తేదీన విజయవాడ పోలీస్ కమీషనర్ గారి ఆఫీసులోని కాన్ఫరెన్స్‌హాల్‌లో 67 కాలేజీ ప్రిన్సిపాల్స్ తో మీటింగ్ ఏర్పాటు చేసి, విద్యార్థులు గంజాయికి బానిసలు కాకుండా తీసుకోవలసిన చర్యలు గురించి చర్చించడం జరిగింది.
   - 27 ర్యాలీలను, 34 అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. అన్ని అవగాహనా కార్యక్రమాలలోను సైకాలజిస్టుల, సైకియాట్రిస్టులను, వైద్యులను ఆహ్వానించి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఉపన్యాసాలను ఇప్పించడం జరిగింది.
23. **కోవిడ్-19 సమయంలో పోలీసింగ్:**
   - కోవిడ్-19 లాక్ డౌన్ సమయంలో విజయవాడ నగర పోలీసులు నగరం మొత్తం రాత్రి, పగలు పటిష్టమైన బందోబస్తులు నిర్వహించి, ఎటువంటి రిమార్కు లేకుండా పబ్లిక్ మూమెంటు రోడ్లపై తగ్గించడంలో విజయం సాధించి, ప్రజలందరి మన్ననలను పొందారు.
   - లాక్ డౌన్ సమయంలో కోవిడ్-19 బాధితులను, వారి కాంటాక్ట్ లను వెదికి పట్టుకోవడంలో మంచి వర్క్ చేశారు. ఢిల్లీ జమాత్ నుంచి వచ్చిన 38 మందిని 255 మంది ప్రైమరీ కాంటాక్ట్ మరియు 581 మంది సెకండరీ కాంటాక్ట్స్‌ను వెదికి పట్టుకొని, కోవిడ్ టెస్టు చేయించి, పాజిటీవ్ వచ్చిన వారిని క్వారంటైన్ సెంటర్ కు పంపించారు. మెడికల్ డిపార్ట్‌మెంట్ మరియు ఇతర డిపార్ట్‌మెంట్స్ వారికి ఆ తరువాత కాలంలో వేల కొద్ది ప్రైమరి మరియు సెకండరీ కంటాక్ట్స్‌ను వెదకడంలో సహాయం అందించారు. వారిలో కోవిడ్ పాజిటివ్ వచ్చిన వారిని క్వారంటైన్‌కు పంపడంలో సహాయపడ్డారు.
   - లాక్ డౌన్ సమయంలో విజయవాడ గుండా వెళ్ళే వలస కార్మికులకు, సహాయ శిభిరాలు నిర్వహించి, సౌకర్యాలు కల్పించి ఆహార పదార్థాలు అందించి, వారికి కోవిడ్ టెస్టు చేయించిన్నారు. వారు శ్రామిక ట్రైన్స్ లో విజయవాడ నుండి బయలు దేరేటప్పుడు రెవెన్యూ, ఇతర అధికారులు సహకరించారు.

   **లాక్ డౌన్ కేసులు:**
   - నమోదు చేసిన కేసులు-3,568
   - కోర్టులో పరిష్కరించిన కేసులు-2,331
   - కోర్టులో విచారణలో ఉన్న కేసులు-433
   - దర్యాప్తులోని కేసులు-804

**24. కోవిడ్-19 పోలీసు సంక్షేమ కార్యక్రమాలు:**

- కోవిడ్-19 వెల్ఫేర్ డెస్క్ ఏర్పాటు చేసి, పోలీసు సిబ్బంది ఆరోగ్యం, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది.
- తగు విధంగా సిబ్బందితో కూడిన అంబులెన్స్ 24 గంటలూ అందుబాటులో ఉంచడం జరిగింది.
- రూ. 29,22,830/-ల విలువ కలిగిన కోవిడ్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవడానికి ఉపయోగించే వస్తువులను సేకరించి సిబ్బంది అందరికి సరఫరా చేయడం జరిగింది. ఉదా: శానిటైజర్ బాటిల్స్, మాస్కలు , గ్లౌజులు మొదలగున్నవి.
- కోవిడ్ పాజిటివ్ వచ్చిన 385 మంది పోలీసు సిబ్బందికి వారి కుటుంబాలకు 15 రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు, కూరగాయలు మొదలగున్నవి రూ.9,74,445/-లకు కొనుగోలు చేసి అందించడం జరిగింది.
- సుమారు 7,500 కోవిడ్ టెస్టులు (ఆర్.టి.పి.సి.ఆర్ / ఆర్.ఎ.పి.ఐ.డి) చేయించడం జరిగింది.
- ఇప్పటి వరకు 385 మంది పోలీసు వారికి కోవిడ్ పాజిటివ్ కు గురి అయినారు. అందులో ఇద్దరు చనిపోయారు.
  1. శ్రీ ఎ.రామారావు, హెచ్.సి-92, పటమట పోలీస్ స్టేషన్
  2. శ్రీ ఎమ్. వి.వి.ఎస్.ఎన్.రాజు, పి.సి-3133, టూటౌన్ పోలీస్ స్టేషన్
- కోవిడ్-19 పాజిటివ్ వచ్చిన పోలీసు సిబ్బందికి టెలి కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి, నిష్ణాతులైన వైద్య సిబ్బందితో ఎప్పటికప్పుడు తగు సూచనలను ఇప్పిస్తూ సిబ్బంది ఆత్మస్థైర్యం పెంపొందేలా ఏర్పాటు చేయడం జరిగింది.
- 3,262 మంది విజయవాడ నగర పోలీసు సిబ్బంది కోవిడ్-19 గురించి ఇన్సూరెన్సను తీసుకోవడం జరిగింది. ప్రీమియం రూ.159/-(ఐ.సి.ఐ.సి.ఐ. లంబార్డ్)
- కోవిడ్ పాజిటివ్ వచ్చి 385 మంది పోలీసు సిబ్బందిలో 243 మందికి కోవిడ్-19 ఇన్సురెన్స్ అర్హత వచ్చింది. అందులో 189 మందికి ఒక్కొక్కరికి రూ.25,000/-లు చొప్పున రూ.47,25,000/- ఇన్సూరెన్స్ క్లైమ్ గా ఇప్పించడం జరిగింది.

**25. Tech Achievements of Vijayawada City Police-2020:**

ఎ) SKOCH AWARDS -2020:

- పోలీసింగ్ అండ్ జస్టిస్ విషయంలో విజయవాడ సిటీ పోలీస్ అఖిలభారత స్థాయిలో ఈ ప్రెస్టీజీయిస్ సిల్వర్ మెడల్‌ను పొందడం జరిగింది.
- విజయవాడ సిటీ పోలీసుకు చెందిన "ఇంటిగ్రేటెడ్ క్రైమ్ ప్రివెన్షన్ అండ్ మోనిటరింగ్ సెంటర్" ఈ అవార్డును పొందటం జరిగింది.

బి) గవర్నెన్స్ నౌ ఇండియన్ పోలీస్ అవార్డ్స్-2020

- ఐ.టి డెవలెప్ మెంట్ విషయంలో విజయవాడ సిటీ పోలీస్ ఈ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అవార్డును పొందటం జరిగింది.
- "ఇంటిగ్రేటెడ్ క్రైమ్ ప్రివెన్షన్ అండ్ మోనిటరింగ్ సెంటర్" ఈ అవార్డును పొందటం జరిగింది.

సి) Indian Express Tech Sabha award-2020'

- పోలీసింగ్ లో లెటెస్ట్ టెక్నాలజీని ఉపయోగించడంలో విజయవాడ సిటీ పోలీస్ "ఇండియన్ ఎక్స్‌ప్రెస్ టెక్ సభ అవార్డు-2020"ను పొందటం జరిగింది.
- "ఇంటిగ్రేటెడ్ క్రైమ్ ప్రివెన్షన్ అండ్ మోనిటరింగ్ సెంటర్" ఈ అవార్డును పొందటం జరిగింది.

డి) ISO 9001 : 2015 సర్టిఫికెట్ : పోలీస్ స్టేషన్ లకు

విజయవాడ సిటీలోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ISO సర్టిఫికెట్‌ను పొందటం జరిగింది. విజయవాడ సిటీలో ఇది రెండవ పోలీసు స్టేషన్, నున్న పోలీస్ స్టేషన్‌కు ISO సర్టిఫికెట్ పొందిన మొదటి పోలీస్ స్టేషన్.

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటూ వివిధ సందర్భాలు మరియు కేసులకు సంబంధించి పోలీస్ స్టేషన్లను ఆశ్రయించే ప్రజల సమస్యలకు సానుకూలంగా స్పందిస్తూ, నిందితులపై తగు విధమైన చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం అందించే దిశగా కృషి చేస్తున్న పోలీసు సిబ్బందికి, అధికారులకు అందుకు తోడ్పాటు ఇస్తున్న ప్రజలకు, వివిధ విభాగాల అధికారులకు, పత్రికా మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా అదే విధమైన తోడ్పాటును అందిస్తారని ఆశిస్తున్నాని కమీషనర్‌గారు తెలిపారు.

## పదవీ విరమణ చేస్తున్న పోలీసు అధికారులకు ఆత్మీయ వీడ్కోలు

విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకితభావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీ విరమణ చేస్తున్న 2-ఎస్.ఐ.లు., 1-ఆర్.ఎస్.ఐ., 3-ఏ.ఎస్.ఐ.లు మరియు 1-ఎ.ఆర్.ఎస్.ఐ.లను ది.31.12.2020వ తేదీన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు అభినందించడం జరిగింది.



### పదవీ విరమణ పొందిన వారి వివరాలు

| క్ర.సం. | పేరు | హోదా | విధులు నిర్వహణ |
|---|---|---|---|
| 1) | శ్రీ ఎమ్.వి.బ్రహ్మానందరావు | ఎస్.ఐ.(నెం.730) | స్పెషల్ బ్రాంచ్ |
| 2) | శ్రీ పి.వెంకట స్వామి | ఎస్.ఐ.(నెం. 1320) | సి.సి.ఎస్ |
| 3) | శ్రీ అబ్దుల్ జబ్బార్ | ఆర్.ఎస్.ఐ. (నెం.1257) | సి.ఎ.ఆర్ |
| 4) | శ్రీ వి.ఎస్.ఆర్.ప్రసాద్ | ఎ.ఎస్.ఐ.(నెం.802) | స్పెషల్ బ్రాంచ్ |
| 5) | శ్రీ ఎమ్.వెంకటేశ్వరరావు | ఎ.ఎస్.ఐ.(నెం.1153) | 5వ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ |
| 6) | శ్రీ ఎమ్.డి.ఎ.షరీఫ్ | ఎ.ఎస్.ఐ. (నెం.1140) | వన్ టౌన్ పోలీస్ స్టేషన్ |
| 7) | శ్రీ ఎ.నాగేశ్వరరావు | ఎ.ఆర్.ఎస్.ఐ. (నెం.1091) | సి.ఎ.ఆర్. |

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి మేరి ప్రశాంతి, స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి.లు శ్రీ ఎల్.అంకయ్య, శ్రీ సి.హెచ్.రవి కాంత్, ఎ.ఓ. శ్రీ టి.రంగారావు, విజయవాడ పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ యమ్.సోమయ్య మరియు ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది విశ్రాంతి భవనాన్ని ప్రారంభించిన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు



విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు గల సాయుధ పోలీస్ గ్రౌండ్స్ నందు వివిధ ప్రాంతాల నుండి ఏ.ఆర్.,ఎ.పి.ఎస్.పి.,సివిల్ సిబ్బంది దసరా, భవానీ దీక్షలు, వి.ఐ.పి/వి.వి.ఐ.పి. విధులు నిర్వహించడానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చిన సిబ్బందికి మరియు వివిధ గార్డు విధులు నిర్వహించే సిబ్బందికి, వివిధ ముఖ్యమైన బందోబస్తులకు విచ్చేసే సిబ్బంది కాస్త ఫ్రెష్ అప్ అవ్వడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి వీలుగా సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, గత కొంత కాలంగా సిబ్బంది పడుతున్న ఇబ్బందులను గ్రహించిన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు సిబ్బంది విశ్రాంతి భవనం నిర్మాణానికి త్వరిత గతిన నిధులు మంజూరు చేసి నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ మెడికల్ కేర్ సెంటర్ పైన 200 మంది సిబ్బంది విశ్రాంతి తీసుకోవడానికి అనువుగా విశ్రాంతి భవనాన్ని (డార్మిటరీ)ని నిర్మాణం పూర్తి కావడంతో ది.30.12.2020వ తేదీన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రారంభించడం జరిగింది. సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సిబ్బంది పడుతున్న ఇబ్బందులను దృష్ట్యా త్వరితగతిన విశ్రాంతి భవనాన్ని (డార్మిటరీ)ని నిర్మాణానికి సహకరించిన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారికి సిబ్బంది మరియు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్-1 డి.సి.పి. శ్రీ హర్షవర్ధనరాజు, అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి మేరీ ప్రశాంతి, సి.ఎస్.డబ్ల్యూ . డి.సి.పి. శ్రీ ఉదయరాణి, హెడ్ క్వార్టర్ ఏ.సి.పి. శ్రీ చెంచి రెడ్డి, హోంగార్డ్స్ ఏ.సి.పి. శ్రీ మోహన్ కుమార్, ఆర్.ఐ.లు, ఆర్.ఎస్.ఐ.లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### ట్రాఫిక్ నియంత్రణకు స్వచ్ఛందంగా

## కోన్‌లు మరియు నో పార్కింగ్ బోర్డులు విరాళం

### ఆయూష్ హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించిన 4వ ట్రాఫిక్ ఏ.సి.పి. గారు

విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ అధికమై ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అదేవిధంగా వి.ఐ.పి/వి.వి.ఐ.పి.ల రాకపోకలకు అధికంగా పెరిగిన ట్రాఫిక్‌కు ప్రజలు ఎటువంటి అసౌకర్యం మరియు ఇబ్బందులకు గురికాకుండా ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి, వాహనాల రాకపోకలు సుగమం చేయడానికి ట్రాఫిక్ పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తూ తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఈ క్రమంలో విజయవాడ నగరంలోని 4వ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కూడళ్ళ వద్ద ట్రాఫిక్ పోలీసులు విధుల నిర్వహించు సమయంలో ట్రాఫిక్ నియంత్రించుటకు అనుకూలంగా ఉండే విధంగా ట్రాఫిక్ పోలీసుల సహాయార్థం ఆయూష్ హాస్పిటల్ వారు స్పందించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ట్రాఫిక్ నియంత్రణకు అనుకూలంగా వుండేందుకు గాను 40 కోన్ లు మరియు 25 నో పార్కింగ్ బోర్డులను ది.02.12.2020వ తేదీన 4వ ట్రాఫిక్ ఏ.సి.పి. శ్రీ దామోదర్ గారికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళంగా కోన్ లు మరియు నో పార్కింగ్ బోర్డులను ఇచ్చినందుకు ఆయూష్ హాస్పిటల్ యాజమాన్యాన్ని 4వ ట్రాఫిక్ ఏ.సి.పి. శ్రీ దామోదర్ గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో 4వ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ శ్రీ ఎ.ఉమామహేశ్వరరావు, ఎస్.ఐ శ్రీ డి.చంద్రశేఖర్ మరియు ఆయూష్ హాస్పిటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.




## నిషేధిత గుట్కా, ఖైనీ మరియు విదేశీ సిగరెట్స్ స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

**ఇద్దరు నిందితులు అరెస్ట్,వారి వద్ద నుండి రూ.5,01,000/-లు విలువ చేసే గుట్కా, ఖైనీ మరియు విదేశీ సిగరెట్స్ స్వాధీనం**



ది. 08.12.2020వ తేదీన సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలో డోర్.నెం.16-8-23, గంటివారి వీధి, పూర్ణానందం పేట వద్ద గల ఇంటిలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి సుమారు రూ.5,01,000/- విలువగల నిషేధిత గుట్కా, ఖైనీ మరియు విదేశీ సిగరెట్స్ స్వాధీనం చేసుకోవడం జరిగింది.

అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు : 1) బొలిశెట్టి కిరణ్ కుమార్(36), డోర్.నెం. 16-8-23, గంటివారి వీధి, పూర్ణానందంపేట, విజయవాడ. స్వగ్రామం: కృష్ణా టాకీస్, రేపల్లె, గుంటూరు జిల్లా. 2) మద్దుల యశ్వంత్.

## ప్రతినిత్యం తనిఖీలు

### లాక్ డౌన్ సమయంలో నిబంధనలను ఉల్లంఘించిన వారిపై నగర పోలీసులు తీసుకున్న చర్యలు

*వాహనాలపై లా అండ్ ఆర్డర్ పోలీసులు ఐ.పి.సి* ***188, 269, 270, 271*** *సెక్షన్ ల క్రింద తీసుకున్న చర్యలు*

- మోటర్ వాహనాల చట్టం క్రింద నమోదు చేసిన కేసులు: 54,498
  విధించిన జరిమానా: Rs.1,68,37,366/-

*మోటారు వాహనాల చట్టం క్రింద నగర పోలీసులు తీసుకున్న చర్యలు*

- ట్రాఫిక్ ఉల్లంఘన ఈ-చలానా కేసులు : 53,770
  విధించిన జరిమానా : Rs.1,68,03,230/-
- లా అండ్ ఆర్డర్ ఉల్లంఘన ఈ-చలానా కేసులు:13,983
  విధించిన జరిమానా : 37,34,955/-

*బ్లాక్ ఫిలింపై ప్రత్యేక తనిఖీలు*

- బ్లాక్ ఫిలిం ఉల్లంఘన కేసులు: 121
  విధించిన జరిమానా : Rs.1,21,000/-

*ప్రమాదకరమైన డ్రైవింగ్‌పై ప్రత్యేక తనిఖీలు*

- ప్రమాదకరమైన డ్రైవింగ్ కేసులు: 256
  విధించిన జరిమానా : Rs.2,35,200/-

*ట్రిపుల్ రైడింగ్‌పై ప్రత్యేక తనిఖీలు*

- ట్రిపుల్ రైడింగ్ కేసులు: 3,416

విధించిన జరిమానా: Rs.10,58,050/-

**విజయవాడ పోలీస్ కమీషనరేట్ వాట్సాప్ నెంబర్**

**7328909090**

**@VjaCityPolice**